भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు- పదుకొండవ వారపు సలహా, 20 ఆగస్ట్ 2024 నుండి 26 ఆగస్ట్ 2024వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగస్ట్ | | | | | ఆగస్ట్ | | | | |
| | | 16 | 17 | 18 | 19 | 20 | 22 | 23 | 24 | 25 | 26 |
|  | గుంటూరు | 0 | 0 | 0 | 8 | 0 | 8 | 9 | 10 | 6 | 6 |
| | ప్రకాశం | 0 | 0 | 0 | 0 | 0 | 11 | 13 | 18 | 4 | 4 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

### పంట పరిస్థితి:

గుంటూరు ప్రాంతం లో పంట 28 రోజులు శాఖీయ దశలో ఉంది. ఇంకా ప్రత్తి విత్తటం జరుగుతుంది. కొద్దీ ప్రాంతాలలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఆర్థిక సహన స్థాయిలకన్నా తక్కువగా ఉంది.

నంద్యాల ప్రాంతం లో పంట 53 నుండి 87 రోజులలో ఉంది, పంట గోడ, పూత మరియు కాయ దశలో ఉంది. గత వారంలో ఎక్కువ ఎండ మరియు అననుకూల పరిసితిథులు గమనించడం జరిగింది. గడ్డి మరియు వెడల్పాటి జాతి కలుపు మొక్కలు పొలం లో గమనించడం జరిగింది. కలుపు తీయుట, పైపాటుగా ఎరువులు వేయుట మరియు పురుగు మందుల పిచికారీ చేయడం జరిగింది. తామర పురుగులు మరియు పచ్చ దోమ ఉధృతి ఆర్థిక సహన స్థాయిలకన్నా ఎక్కువగా ఉంది.

### సలహా:

గుంటూరులో, ఇంకా పంట విత్తని రైతులు వేసుకునే ముందు విత్తన  శుద్ధి చేయాలని సూచించారు. ఇమిడాక్లోప్రిడ్ 600 FS @ 9ml/kg విత్తనాయికి మరియు సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్@ 10g/kg లేక ట్రీకోడెర్మా విరిడే @ 8g/kg లేక కార్బోక్సిన్ 37.5%+ తేరం 37.5% DS @ 3.5g ప్రతి కిలో విత్తనికి విత్తన శుద్ధి చేసుకోవాలి (వేరు కుళ్ళు మరియు బాక్టీరియా రోగాలకు) లేక ఫ్లూక్సఫీరాక్సడ్ (333 g/L FS) @1.5 ml కిలో విత్తనికి లేక టెట్రాకోనజోల్ 11.6% W/W (12.5% w/v) SL @1.5 ml కిలో విత్తనికి విత్తన శుద్ధికి చేసుకుంటే నెల ద్వారా మరియు విత్తనాల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చు. పెండిమిథాలిన్ 30% EC కులుపు మందును ఎకరా  1.0 లీటర్ విత్తిన 48 గంటలలో పిచికారీ చేసుకోవాలి. ఎకరాకు భాస్వారమ్ 60 kg , 50 kg నత్రజని మరియు 20 kg పోటాష్ ఎరువులు విత్తిన 30 రోజులల లోపు వేసుకోవాలి.

నంద్యాల ప్రాంత రైతులు లీటర్ నీటికి 20g యూరియా లేదా 5g  19 -19 -19 కలిపి పిచికారీ చేడడం వల్లనా బెట్టకు తట్టుకుంటుంది. క్విజాలోఫోప్ ఈథైల్ @ 400ml గడ్డి జాతి కలుపుకు పిచికారీ చేయాలి, పీరిథిరోబాక్ సోడియం @ 250ml ఒక ఎకరాకు 200 లీటర్ నీటిలో కలిపి వెడల్పాటి జాతి కలుపుకు పిచికారీ చేయాలి. పంట పొలాల్లో లో ఒక ఎకరాకు 8 పసుపు మరియు బులుగు జిగురు అట్టలు రసం పీల్చే పురుగుల నివారణకు అమర్చుకోవాలి. ఎకరాకు 2 లింగాకర్షక బుట్టలను గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించాడని అమర్చుకోవాలి మరియు సమయానికి మార్చుకోవాలి. ముందు జాగ్రత్తగా ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ @ 1ml/lit నీటికి లేక కాపర్ ఆక్సీక్లోరైడ్ 3g/lit నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. రసం పీల్చే పురుగుల ముఖ్యంగా పెను బంక, తామర పురుగుల నివారణకు ముందు జాగ్రత్తగా 5% వేప గింజల కషాయం లేక వేప నూనె లేక వేప ఆధారిత మందులు లీటర్ నీటికి 5 ml/l (300 లేక 1500 ppm)+ 1.0g సోప్ డిటర్జెంట్ తో పాటు పిచికారీ చేసుకోవాలి. రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువుగా ఉన్న ప్రాంతాలలో ఒక ఎకరాకు ఫ్లోనికేమిడ్ 50WG 80g లేక బుప్రోఫెజిన్ 25SC 400ml లేక డైఫెంతియూరోన్ 50WP 240g, 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరాకు ప్రొఫెనోఫోస్ @ 400 ml లేదా క్లోరోపీరిఫాస్ @ 500 ml పిచికారీ చేసుకోవాలి.